నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | అక్టోబర్ 24. 2024 | www.navatelangana.com

ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫరా

• జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు మంచినీటి ఇబ్బందులు రాకుండా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికా రులను ఆదేశిం చారు. బుధ వారం మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్ ఇంట్రా,గ్రిడ్ కార్యాలయాలను సందర్శించారు.మిషన్ భగీరథ ఇంట్రా,గ్రిడ్ కార్య నిర్వాహక కార్యాలయాలు,సిబ్బంది,పని తీరు గురించి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్ ఇంట్రా కార్యాలయం లో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ లేబరెటరీస్ ప్రమాణాలు ప్రకారం 9 లక్షల రూ.లతో ఆధునీకరించిన జిల్లా లేబరెటరీ ని కలెక్టర్ పరిశీలించారు.ఈ జిల్లా లేబరేటరీ ద్వారా మిషన్ భగీరథ సోర్స్ ద్వారా సరఫరా జరుగుతున్న ఇంట్రా,గ్రిడ్,గ్రామ పంచాయతీల ద్వారా సరఫరా జరుగుతున్న రక్షిత మంచి నీరు శాంపిల్స్ సేకరించి నీటి నాణ్యత ను పరీక్షించడం జరుగుతుందని అధికారులు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,మంచి నీటి సరఫరా లో లీకేజి లు,మరమ్మత్తు లు ఉంటే వెంటనే అరికట్టి పరిష్కారం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో మిషన్ భగీరథ ఎస్.ఈ.జగన్మోహన్,మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజినీర్లు (ఇంట్రా,గ్రిడ్) పుల్లా రెడ్డి,వెంకట రెడ్డి ఉన్నారు.

రక్తదానం చేయడంతోనే సమాజానికి సేవ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఆపదలో ఉన్నవారికి రక్తం అందించేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజ సేవలో భాగస్వాములు కావాలని జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ పిలుపునిచ్చారు. బుధ వారం జిల్లా పోలీస్ కవాతు మైదానంలో పోలీసు అమర వీరులకు స్మారకార్థంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అత్యవసర సందర్భాల్లో రక్తం అందుబాటులో లేకపోతే ప్రాణాలు ప్రమాదంలో పడతాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఎంతో అవసరమని ఆయన ప్రస్తావించారు.పోలీస్ సిబ్బంది మాత్రమే కాకుండా, ఇతర పౌరులు కూడా రక్తదానం కార్యక్రమంలో పాల్గొనడం సమా జానికి సేవ చేయడమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి ,అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, శ్రీనివాసులు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, కృష్ణయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికలు మహిళల హక్కుల బాధ్యతలను గుర్తించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మన సమాజంలో ప్రతి ఒక్కరు బాలికలు మహిళల హక్కులు బాధ్యతలు గుర్తించాలని జిల్లా న్యాయ సేవ అధికారి జిల్లా న్యాయ మూర్తి బి పాపిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా న్యాయ సేవాధికార ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల నుండి తెలంగాణ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు..ఈర్యాలీ లో జిల్లా న్యాయ మూర్తి పాపి రెడ్డి,ఎస్.పి.డి.జానకి, జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్య దర్శి డి. ఇందిర,మూడవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి అర్.శ్రీదేవి,మూడవ అదనపు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జె.నిహారిక . ,ఎస్. టి.ఆర్. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.తెలంగాణ చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా న్యాయమూర్తి బి పాపిరెడ్డి మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం అనేది ఈ ఒక్క రోజే కాకుండా ప్రతిరోజు ప్రతి పౌరుడు తన దైనందిన జీవితంలో బాలికలుమహిళల పాత్ర ఎనలేనిదన్నారు. వారి హక్కులు,బాధ్యతలు గుర్తించాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి డి. ఇందిర మాట్లాడుతూ అక్టోబర్ 11 న నిర్వహించాల్సిన జాతీయ బాలికల దినోత్సవాన్ని పండుగల రీత్యా వీలు కానందున బుధవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మహిళల,బాలికల రక్షణ హక్కులపై అవగాహన కల్పించారు.

ఎన్‌టీఆర్ లో సివిల్ సర్వీస్ క్లాసులు ప్రారంభం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సుల క్లాసులను జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి యాదగిరి ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో సివిల్ సర్వీస్ ఫౌండేషన్ కోర్సు క్లాసుల ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్. జి.యాదగిరి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా అంటే వెనుకబడిన జిల్లా అంటారు కానీ విద్యాపరంగా మాత్రం ఏ పోటీ పరీక్షలు చూసినా కానీ మహిళ విద్యార్థినులే అగ్రస్థానంలో ఉంటుదన్నారు. మీరు కూడా ఎన్టీఆర్ కళాశాలలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ క్లాసులకు విధిగా హాజరయ్యి ఐఏఎస్ సెలెక్ట్ కావాలని ఈ కళాశాలలో సివిల్ సర్వీస్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభం కావడం మీరంతా గర్వంగా భావించాలని తెలిపారు. అనంతరం జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జువాలజికల్ సైన్స్ ఎక్స్పోను సైన్స్ విద్యార్థులు మానవుని శరీర నిర్మాణ అవయవాలను వర్కింగ్ మోడల్స్ రూపంలో విద్యార్థుల ప్రదర్శన తీరు ఎంతగానో ఆకట్టుకుందన్నారు. కార్యక్రమంలో. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహన్, డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్, డాక్టర్ శ్రీదేవి, అనిత పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

• ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిసి. రాజు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోం దని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు మండి పడ్డారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు ధర్నానుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టీసీ ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదన్నారు. దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు తమ సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మేము కళాశాలలను నడుపలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేకపోగా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ కే. లక్ష్మణ్ జిల్లా నాయకులు మధు. రాజేష్. నాగేంద్ర. చిన్న యుగంధర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ నమోదు చేయండి

• ఎంపీడీవో జయరాం నాయక్

నవతెలంగాణ -నవాబ్ పేట



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వెంచర్లు, లేఅవుట్లు తదితర ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ఎల్ఆర్ఎస్‌లో నమోదు చేసి సంబంధించిన పత్రాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాలని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు. తమ ప్లాట్ లను ఎల్ఆర్ఎస్‌లో నమోదు చేసి ఉంటేనే భవిష్యత్తులో తమ పత్రాలను రికార్డులలో నమోదు చేసి ఎలాంటి ఇబ్బందులూ ఉండవని సూచించారు.ఈ సందర్భంగా ఎల్ ఆర్ ఎస్ లో నమోదు చేసుకున్న సందర్భంగా ప్లాట్ లో వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట కార్యదర్శి నరేష్ గౌడ్ ,కారోబార్ లక్ష్మయ్య ఉన్నారు.

రుణమాఫీ కొందరికేనా ?

• సంక్షేమానికి మంగళం
• రైతు బరోసా ఎవరికీ లేదు
• రబీ ఆరంబం అయినా.. బరోసాపై పడని అడుగులు
• అపన్నహస్తం కోసం రైతుల ఎదురుచూపులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీపై తెలంగాణ ప్రభుత్వం దాటవేత దోరణిని ప్రదర్శిస్తోంది. శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించగానే డిసెంబరు 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వ మాటనీటి మూటలయ్యింది.ఆగస్టు 15న మొదటిసారి 50 వేలు ,రెండోసారి లక్ష ,మూడోసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు పర్యాయాలు 77592 మంది ఖాతాల్లో 598.24 కోట్లు వేశారు. ఇంకా 5100 మందికి 250 కోట్లు పడాల్సి ఉంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 101757 మంది రైతుల ఖాతాల్లో 865.25 కోట్లు వేశారు.వనపర్తి జిల్లాలో 51355 మంది రైతుల ఖాతాల్లో 407.142 కోట్లు వేశారు. గద్వాల జిల్లాలో 49,684 మంది రైతులకు 427 కోట్లు వేశారు. నారాయణపేట జిల్లాలో 58,173 రైతుల ఖాతాలో 509 వేశారు. ఉమ్మడి జిల్లాలో ఇంకా రూ.879 కోట్లకు పైగానే రుణమాఫి కావాల్సి ఉంది. రైతులు రుణమాఫి కోసం వెయ్యి కన్నులతో ఎదురు చూస్తున్నారు.

ఇక రైతుబరోసా పేరుతో ప్రతి ఏటా రూ. 15 వేలు



చెల్లిస్తామని చెప్పింది. ఖరీఫ్ ముగిసి రబీ మొదలయ్యినా... బరోసా నిధులు రైతుల ఖాతాలో పడటం లేదు. మహబూబనగర్ జిల్లాలో 190935 మంది రైతులు, 444853 ఎకరాలకు 222.40 కోట్లు రైతుల ఖాతాలో పడాల్సి ఉంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 268, 363 మంది రైతులు, 730311 ఎకరాలకు 385.14 కోట్లు, వనపర్తి జిల్లాలో 152,513 మంది రైతులు, 358,848 ఎకరాలకు 179.42 కోట్లు గద్వాల జిల్లాలో 151363 మంది రైతులు 447,427 ఎకరాలకు 223.69 కోట్లు, నారాయణపేట జిల్లాలో 135511 మంది రైతులు, 447252 ఎకరాలకు 223.61 కోట్లు రైతు బరోసా కింద రైతులకు చెల్లించాల్సి ఉంది. ఖరీఫ్‌లో సాగయిన పత్తి పంట అధిక వర్షాలతో 80 శాతం దిగుబడి తగ్గనున్నది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఈసారి కురిసిన బారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. జరిగిన నష్టాన్ని అంచనావేసి ఆదుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. రుణమాఫితో పాటు రైతు బరోసా ఇవ్వాలి. ముఖ్యంగా ఇటీవల కురిసిన బారీ వర్షాలకు నష్ట పోయిన పంటలను పరిశీలించి పరిహారం చెల్లించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని రైతులు తెలిపారు. అదేవిధంగా పత్తిలో నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు తెలిపారు.

వెలుగులు నింపాల్సిన దీపావలి పండగకు గ్రామాలల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులయిన పేదలకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది.. రెండు మూడు సార్లు రుణమాఫి చేసినా.. ఇంకా 26 వేల మంది రైతులకు జిల్లాలో రుణమాఫి కాకపోవడంతో రైతులు తీవ్ర అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఖరీఫ్ ప్రారంభంలో వేయాల్సిన రైతు బరోసా నిధులు రబీ మొదలవుతున్నా... ఖాతాలో జమ చేయడం లేదు. ఒక వైపు అధిక వర్షాలకు రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకపోతుంటే మరోవైపు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. ప్రభుత్వం ఇచ్చే అపన్న హస్తం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. రైతు రుణమాఫితో పాటు బరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.

రైతు బరోసాకు నిధులు విడదల చేయాలి



అధిక వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. ఇంకా పూర్తి స్థాయిలో రుణ మాఫీ కాలేదు. ఇప్పటికైనా రుణ మాఫీతో పాటు రైతు బరోసాను వెంటనే విడదల చేయాలి.

ఎ, రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

రైతు బరోసా ఇంకెన్నడు... వేస్తారు

ఖరీఫ్‌లో రెండు సార్లు వేయాల్సిన రైతు బరోసా నిధులు రబీ మొదలయినా.. వేయడం లేదు. పంటలు అధిక వర్షాలతో నాషనం అయ్యాయి. ప్రభుత్వం ఇచ్చే బరోసా అయినా.. ఇస్తే.. రబీ సాగుబడికి వస్తాయి.

రాములు, బిజనపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

పంట రుణమాఫి మాకేది

నేను రఘుపతిపేట ఆంధ్రాబ్యాంక్‌లో రూ. 60 వేల రుణం తీసుకున్నాను. ప్రభుత్వం రెండు లోల రుణమాఫి అని చెప్పి నాకు నయాపైసా వేయలేదు. ఈ ప్రభుత్వ లెక్కలు ఏమో కాని నాకు మాత్రం రుణమాఫి కాలేదు.

లక్ష్మయ్య, నడిగడ్డ, తెలకపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

దుర్భరమైన ఆర్థిక పరిస్థితుల్లో సంక్షేమ పథకాలు

• బీఆర్ఎస్ ధన బలంతోనే సోషల్ మీడియా విష ప్రచారం
• రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి
• ముగ్గురు ఎమ్మెల్యే ది ఒకే మాట అభివద్ధి బాట

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ 10 సంవత్సరాల ఆర్థిక దోపిడీతో నలిగి పోయిన తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో సుబ్బరమైన ఆర్థిక పరిస్థితి ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్‌లో లక్ష్మణ్ యాదవ్ మూడ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు పంచాయితీ హైస్కూల్ భూత్పూర్ రోడ్డు మార్గంలో ఉన్న మూడ కార్యాలయంలో మంత్రి, ఎమ్మెల్యేలు సమక్షంలో ఆయన కూడా మూడా చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. రోడ్లు భవనాల శాఖ అతిథి గహం నుంచి ఓపెన్ టాప్ జీపుపై సభా స్థలం వరకు ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి అధ్యక్షతన జరిగిన సభ నిర్వహించారు. ఆ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఏ ప్రాజెక్టు అయినా ఏ సంస్థ అయినా అవనీతిమయంలో కూరుకు పోయిందని, అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు.మూడు నియోజకవర్గాల పరిధిలో 145 గ్రామాల విస్తరించి ఉన్న మూడ సంస్థ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చైర్మన్ పాలించాలని సూచించారు. కాంగ్రెస్ యాదవులకు పెద్దపీట వేసిందన్నారు. ఇది కుటుంబ రాజకీయ పార్టీ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు వస్తాయని తెలిపారు. పదవి పోయిందని బాధలో ఉన్న ఈ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ చెందిన కేటీఆర్ హరీష్ రావు కాంగ్రెస్ పార్టీపై ప్రతిరోజ విష ప్రచారం చేస్తున్నారని చేప్పారు. కాంగ్రెస్ శ్రేణులు దీటుగా సమాధానం చెప్పాలని తెలిపారు.ప్రజల సంపదను అప్పనంగా దోచుకొని జాతీయ పార్టీకి లేని నిధులు ఒక్క ప్రాంతీయ పార్టీ అకౌంట్ లో 1000 వేల కోట్లు ఎలా జమ చేసుకున్నారని వారు ప్రశ్నించారు. ఆ ధనం తోటి ఈ రాష్ట్రంలోని సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని అధికార పార్టీపై విష ప్రచారం చేస్తున్నారని ఇది ఎక్కువ కాలం నడవదని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటికి ఎనిమిది లక్షలకు పైగా అప్పులు ఉన్నాయన్నారు. 40వేల కోట్ల బిల్లులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఇలాంటి దుర్భర ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరోగ్య సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. దీపావళి తర్వాత నాలుగు లక్షల మందికి రైతు రుణమాఫీ చేస్తున్నట్లు వారు వెల్లడించారు. అనంతరం మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల ఎమ్మెల్యేలు ఎస్ఎం శ్రీనివాస్ రెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పదవులైన సంక్షేమ పథకాలైన ప్రాజెక్టులైన ముగ్గురం మాట్లా డుకుని ప్రజల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తున్నట్లు వారు వెల్లడించారు. కాంగ్రెస్ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి స్థానిక సంస్థలలో పదవులు వస్తాయని ఎవరు ఆందోళన చెందొద్దని సూచించారు. తిరుపతిలో తెలంగాణ ప్రజలకు రిజర్వేషన్ టికెట్లు కౌంటర్లు ఏర్పాటు చేయకపోతే ఆంధ్రవాళ్ళను తెలంగాణకు రానివ్వమని తెలంగాణ నీళ్లు వారికి పోకుండా అడ్డుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ,పార్లమెంటు సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ ,ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, అధికార ప్రతినిధి జహీర్ అత్తర్, గ్రంథాయల చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి, కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

కుళ్ళిన గుడ్లను పరిశీలన

• కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంతోనే కుళ్ళిన గుడ్లు సరఫరా
• కథనానికి స్పందన

నవతెలంగాణ నవాబ్ పేట



మండల పరిధిలోని గురుకుంట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో కుళ్ళు పోయి ఉన్న గుడ్లను ఉడకబెట్టి ఏమి తెలియని పసిపాపలకు ఇస్తున్నారు అని వచ్చిన కథనానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ స్పందించారు. కుళ్ళిన గుడ్లను పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలిచ్చారు. మరోసారి ఇలాంటి సంఘ టనలు పునరా వృతం కాకుండా చూడాలని తెలిపారు.ఈ విదంగా కావడానికి కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయడం గుడ్లు సరఫరా విషయంలో కూడా పరిశీలించాలని సూచి ంచారు.కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పేద ప్రజలకు నాణ్యమైన పోష్టి కాహారం అందాలనే ఉద్దేశంతో ఉచితంగా పంపిణీ చేస్తే ఈ జాప్యం జరుగు తోందన్నారు. తమ పిల్లలు అనారోగ్యంతో గురవుతే బాధ్యులు ఎవరు అని అంటున్నారు. ఇలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటామని సూపర్వైజర్ రత్నమాల తెలిపారు.

నవతెలంగాణ స్పందన

జెండాలు వేరైనా అజెండా అభివృద్ధే కావాలి

• ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ జడ్చర్ల



జెండాలు వైరైనా అందరి అజెండా జడ్చర్ల అభివృద్ధే కావాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపు నిచ్చారు. జడ్చర్ల పట్టణంలో తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చడం కోసం రూ.47 కోట్లతో చేపట్టిన అమృత్ పథకానికి బుధ వారం అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్లలో తాగు నీటి కొరత ఉందనే విషయం తన దృష్టికి కూడా వచ్చిందని చెప్పారు. మిషన్ భగీరథ పథంలో తరచుగా తలెత్తున్న సాంకేతిక సమస్యలతో తాగు నీటి సరఫరాకు అంతరాయాలు ఏర్పడుతున్నా యన్నారు. ఇటీవల దసరా పండుగ సమయం లోనూ పట్టణ వాసులు తాగునీటి కోసం ఇబ్బం దులు పడ్డారని తెలిపారు. మిషన్ భగీరథ పథకం లో మోటార్లు మారిస్తే తప్ప నీటి సరఫరా మెరుగుపడదని, దాని కోసం కావాల్సిన రూ.3 కోట్లు మంజూరు చేయాల్సిందిగా సీఎం ని కూడా కోరామన్నారు. ప్రస్తుతం జడ్చర్లలో రూ.47 కోట్లతో అమలు చేస్తున్న అమృత్ పథకంలో రూ.20 కోట్లు కేంద్ర ప్రభుత్వానివి కాగా రూ.27 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానివని వివరించారు. ఈ పథకంలో భాగంగా 56 కి.మీ. పొడవైన తాగు నీటి పైప్ లైన్లను ఏర్పాటు చేస్తారని, ఎర్రగుట్ట, నిమ్మబావిగడ్డ, సిగ్నల్ గడ్డ, క్లబ్ రోడ్, బ్రహ్మంగారి గుడి, జాతీయ రహదారి సమీపాల్లో 5 లక్షల నుంచి 15 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ట్యాంకులను నిర్మిస్తారని అనిరుధ్ రెడ్డి వివరించారు. దీనివల్ల జడ్చర్ల పట్టణంలో 58 లక్షల లీటర్ల తాగు నీటి సామర్థ్యం పెరుగుతుందన్నారు. పట్టణంలో మొత్తం 7954 నల్లాల ద్వారా ఈ నీటిని ప్రజలకు అందిస్తారని చెప్పారు.ఇది కాకుండా జడ్చర్ల పట్టణంలో వర్షపు నీటిని మళ్లించే డ్రెన్లు, 27 వార్డుల్లోనూ సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.22 కోట్లు ఇటీవలే మంజూరు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఈ పనులన్నింటినీ ఓపెన్ టెండర్ల ద్వారానే పూర్తి చేయించడం ద్వారా వాటిలో నాణ్యత తగ్గకుండా చూస్తామన్నారు.కాగా ఎన్నికల్లో గెలిచే వరకే ఎవరైనా రాజకీయాల గురించి చూసుకోవాలన్నారు. గెలిచిన తర్వాత తమ పార్టీ జెండా ఏదైనా అందరి అజెండా కేవలం అభివృద్ధి మాత్రమే కావాలని అనిరుధ్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. జడ్చర్లను సమగ్రంగా అభివృద్ధి చేయ డానికి అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ ఇంచార్జ్ చైర్‌పర్సన్ సారికా రాంమ్మోహన్, పలువురు కౌన్సిలర్లు, పబ్లిక్ హెల్త్ డీఇఇ మల్లేష్, మెఘా ఇంజనీరింగ్ సంస్థకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డెంటల్ పరీక్షలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఇంటర్మీడియట్ వాగ్దేవి జూనియర్ కాలేజీలో చదివి మెడికల్ సీట్ సాధించిన విద్యార్థిని అదే కాలేజీలో విద్యార్థులకు బుధవారం దంత వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో గర్వకారంగా ఉందని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి అన్నారు. 2016- 18 ఏడాదిలో మా దగ్గర చదివిన పూర్వ విద్యార్థి వైష్ణవి ఎంబీబీఎస్ పూర్తి చేసుకొని మా కళాశాలలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించిందన్నారు.జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఎస్వీఎస్ మెడికల్ కళాశాల చెందిన 20 మంది డాక్టర్లు డెంటల్ చెకప్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు చిగుళ్ళు, క్యావిటీస్, ఇతర దంత సమస్యలకు సంబంధించిన విషయాలపై అవగాహన కలిగించారు. దాదాపు 1000 మంది పైగా విద్యార్థులకు డెంటల్ చెకప్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థిని డాక్టర్ గా కళాశాల విచ్చేసి డెంటల్ చెకప్ క్యాంపును నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ వైష్ణవి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, నందన్ రెడ్డి, ఐఐటి నీటి అకాడమీ ఇంచార్జ్ పావని, క్యాంపు ఇంచార్జ్ షాకీర్ ,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ మాసుమ్ మొహియుద్దీన్‌కు డాక్టరేట్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

ఇటీవలే పాండిచ్చేరిలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక వేత్త, పంచాయతీరాజ్ ఉద్యోగి సయ్యద్ మాసుమ్ మోహియోద్దీన్ ను బుధవారం జిల్లా కేంద్రంలో జెడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి తన చాంబర్లో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ బెన్సన్, టీవీ రంగనాథం, సూపరింటెండెంట్ పి.మాధవ్, సీనియర్ అసిస్టెంట్ ఇమ్రానా బేగం తదితరులు సయ్యద్ మసూమ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు శ్రీహరి, అశోక్, సయీద్, సీనియర్ అసిస్టెంట్లు రవి, శ్రీనివాస్, శాంసన్ ఉద్యోగులు రఘురాం గౌడ్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో కోస్గి పద్మమ్మ అనారోగ్యంతో మరణించారు.వారిది నిరుపేద కుటుంబమని తెలిసి వారి కుటుంబానికి అంత్యక్రియల కోసం కొండాపూర్ గ్రామానికి చెందిన కొత్తగోళ్ల రాజు అతనికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ నాయకులు శంకర్, కృష్ణ కేశవులు, శేఖర్, పాల్గొన్నారు.



కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కులందజేత

నవతెలంగాణ - వనపర్తి రూరల్



జిల్లా పోలీసు కార్యాలయంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన సివిల్ కానిస్టేబుల్ ఉమ్మల బాలరాజు పిసి 3195 కుటుంబానికి పోలీసు భద్రత నుండి మంజూరు అయినటు వంటి రూ.15,95,800 చెక్కును బాలరాజు భార్య మంజుల వారి పిల్లలకు జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ చెక్కు లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన పోలీసు కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా వారికి రావలసిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని తెలిపారు. భద్రత స్కీం ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. ఈ భద్రతా పథకం ద్వారా పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, బీసీఆర్ బీఎస్ ఐ, సెక్షన్ సూపరింటెండెంట్ రాజవర్ధన్ తదితరులు ఉన్నారు.

వర్షా కు ఘన సన్మానం

నవ తెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన ఆడం శారదమ్మ కొండల్ యాదవ్ ల కూతురు వర్షా ఎంబీబీఎస్ లో సీట్ సాధించడంతో వారి స్వగృహానికి వెళ్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో పూలమాల శాలువలతో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్ , రాజశేఖర్, వీరాస్వామి, వడ్డె రమేష్ మోగులన్నమధు యాదగిరి లు అలాగే రాంపురం ముఖ్య నాయకులు సత్యారెడ్డి మూర్తి నాగరాజు టీచుపల్లి లు ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో ఎంబీబీఎస్ పూర్తి చేసుకొని మంచి డాక్టర్గా ప్రజలకు సేవలు అందించాలని సందర్భంగా వారు కోరారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ గా మొలకలపల్లి మద్దిలేటి కి నియామక పత్రం జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటామని అవసరమైతే వర్గీకరణ చేయనీయకుండా అడ్డుకుంటామని ఆయన అన్నారు కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శి బిజ్జ సభ దేవుడు, మండల అధ్యక్షులు విజయకుమార్ ,మండల కార్యదర్శి బర్కం రమేష్, శాంతన్న, కురుమూర్తి, నాగరాజు, మహేష్ ,తదితరులు ఉన్నారు

మత్స్యకార ముదిరాజులను బీసీ ఏ గ్రూపులో చేర్చాలి

నవతెలంగాణ - పెబ్బేర్

మత్స్యకార ముదిరాజులనుబీడీ డి గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని మండల ముదిరాజ్ సంఘ నాయకులు బుదవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలొ జి ఓ నం.13 తో ముదిరాజులను బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూప్ లోకి మార్చడం జరిగింది కానీ ఆనివార్య కారణాలవల్ల మళ్లీ బి సి డి గ్రూపులోకి మార్చారన్నారు. అదేవిధంగా 2023 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పార్టీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ముదిరాజులను బిసి డి గ్రూపు నుండి బి సి ఏ గ్రూపులోకి మార్చుతానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా మత్స్యకార ముదిరాజులను బీసీడీ నుండి బీసీఎ గ్రూపు లోకి మార్చాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార ముదిరాజ్ కులస్తులు గోనెల బాలస్వామి,చింతకాయల కురు మూర్తి, గోనెల సహదేవుడు,సోప్పరి బీచ్ పల్లి, మహేష్, ఎల్లయ్య,శ్రీనివాసులు,శాంతన్న,అనంద్,వెంకటేష్ పాల్గొన్నారు.

25న ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర 4 వ మహాసభలు

వీపనగండ్ల : హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో 25, 26 తేదీలలో నిర్వహించే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి రాష్ట్ర .4 వ మహాసభలను జయప్రదం చేయాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యలు పరిష్కరించ డంలో నిర్లక్ష్యం చేస్తున్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగ నియమాకాల్లో వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లో విఫలమైందన్నారు. అక్టోబర్ 25, 26 తేదీల్లో నిర్వహించే ఎన్‌పిఆర్ డి రాష్ట్ర 4 వ మహాసభలకు 33 జిల్లా నుండి 450 ప్రతినిధులు జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న వికలాంగు లు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభల ను విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శా

నవతెలంగాణ- వీపనగండ్ల

ఉమ్మడి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెం దిన ద్వారంగుల శ్రీ ను బైక్ ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.దవడకు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో కాంగ్రెస్ నాయకులు కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లారు. మంత్రి స్పందించి సీఎంఆర్ఎఫ్ పథకం కింద ఎల్ఓసి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ చంద్రారెడ్డి, మాజీ ఉమ్మడి మండల జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, మాజీ సర్పంచ్ బీచ్పల్లి యాదవ్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాలను అందజేశారు.

జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ- వనపర్తి

జంతు సంరక్షణ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ హైదరా బాద్ సంస్థ డైరెక్టర్ మౌసావి గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు సూచించారు.జిల్లాలోని ఐడిఓసి కార్యాలయంలో హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జంతు సంరక్షణ చట్టాల పై పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులకు బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు.జంతు సంరక్షణ, జంతు రవాణా, అనిమ ల్ బర్త్ కంట్రోల్, పెట్ షాప్, డాగ్ బ్రీడింగ్,స్లాటర్ హౌస్ చట్టాలపై సంస్థ డైరెక్టర్ మౌసావి గుప్త,అడ్వైజర్లు శ్రేయ పరోపకారి,మిషి అగర్వాల్, కోఆర్డి నేటర్ అను పోజు తేజ వంత్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యపశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లాలోని సహాయ సంచాలకులు, పశువైద్యులు పాల్గొన్నారు.

ఏ ఈ ఓల సస్పెండ్ చేయడం దారుణం: మాజీమంత్రి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఏఈఓల సస్పెన్షన్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. డిజిటల్ క్రాఫ్ట్ సర్వే పేరుతో ఏఈఓ లపై వేధింపులు తగవని ,డిజిటల్ క్రాఫ్ట్ సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓ లను సస్పెండ్ చేయడం దారుణమని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పక్క రాష్ట్రాలలో ఏజెన్సీలు ఇతర శాఖల సహాయంతో కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా జరుగుతుంటే ఇక్కడ ఎందుకు ఏ ఈ ఓల నెత్తిన రుద్దుతున్నారని ఆయన ప్రశ్నించారు తెలంగాణలో వ్యవసాయ విస్తరణ, సాగు పెంపు, అధిక దిగుబడి సాధించి దేశానికి అన్నపూర్ణగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఎనలేనిదని ఆయన అన్నారు వీరికి పని భారం ఎక్కువైందని వారితో మళ్ళీ సర్వే చేయించి సుమారు 350 క్లస్టర్ల ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాటిని మంజూరు చేసి కొత్తవారిని నియమించాలని ఆయన అన్నారు ఔట్సోర్సింగ్ మీద పనిచేస్తున్న వారిని ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరి ంచడం ఎంతవరకు సమంజసమని ప్రజాపాలన అంటే బెదిరింపు లేనా ప్రజా పాలనలో ఉద్యోగులను కూడా కాంగ్రెస్ విభజించి పాలిస్తుందని రాష్ట్రం లో నిర్బంధ పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు

హలో మాదిగ! ఛలో జడ్చర్ల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ వనపర్తి

ఈ నెల 30న మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా (జడ్చర్ల) మహాసభను జయప్రదం చేయడంలో భాగంగా గోపాల్ పేట మండలం కేంద్రంలో సమావేశం నిర్వహించి, అడ్డాకుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో హలో మాదిగ చలో జడ్చర్ల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ మాదిగల ధర్మయుద్ధ మహాసభకు మంద కృష్ణ మాదిగ రానున్నారని, జిల్లా నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు, భజన సోషల్ పార్టీ గట్టు స్వామి మాదిగ అడ్డాకుల రాజేందర్ మాదిగ, చెన్నయ్య మాదిగ, శరత్ మాదిగ, శివ మాదిగ, రామకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

నవతెలంగాణ - వనపర్తి



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తరపున జిల్లాలోని అన్ని మండలాల స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు తమ పరిధిలో ఉన్న రోడ్లు ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాదాలు జరగ కుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యల పై ఒక్కో మండలం వారీగా పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా వనపర్తి జిల్లా ద్వారా వెళుతున్న జాతీయ రహదారి పై బ్లాక్ స్పాట్‌లను, జిల్లా రహదారులు, మున్సిపాలిటీల్లో గల రోడ్డు ప్రమాదాల స్థలాలను గుర్తించారు. జాతీయ రహదారి పై వెల్టూర్ జంక్షన్, పాలెం జంక్షన్, మదర్ థెరిసా కొత్తకోట కూడలి, ఆమడబాకుల, నాటేవల్లి, తోమాల పల్లి, ఆనంద భవన్ జంక్షన్ పెబ్బేరు, మోడరన్ హైస్కూల్ పెబ్బేరు, రాంగాపూర్ కూడలి లను ప్రధాన ప్రమాద స్థలాలుగా గుర్తించారు. గుర్తించిన ఈ బ్లాక్ స్పాట్ లలో సూచిక బోర్డులు, బ్లింకింగ్ లైట్లు, హై మాస్ట్ లైట్, తెల్ల రంబల్ స్ట్రిక్స్, వాహనాలు పార్కింగ్ స్థలం వంటివి ఏర్పాటు చేయాలని కలక్టర్ సంబంధిత జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో, మండల స్థాయి రోడ్లు ఎక్కడెక్కడ ప్రమాద స్థలాలను గుర్తించారో అక్కడ కూడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్ ల ఏర్పాటు, రాత్రి వేళల్లో కనిపించడానికి హై మాస్ట్ లైట్ ఏర్పాటు, రోడ్డు మలుపుల్లో ముళ్ళ పొదల తొలగింపు వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు ఫ్లెక్సీ లు, ఇతరత్రా అడ్డంకులు, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలోని ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లలో సెల్లార్ లు ఖచ్చితంగా ఉండాలని, సెల్లర్లను వాహనాలు పార్కింగ్ చేసేందుకు మాత్రమే ఉపయోగించే విధంగా చూడాలని ఆదేశించారు.ద్విచక్ర వాహనాల పై ముగ్గురు ప్రయాణించడం, ఆటో రిక్షాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం తరచుగా చూస్తుంటామని అలాంటి వాటిపై కేసులు నమోదు చేయాలని పోలీస్, ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. కొత్తగా వాహన లైసెన్స్ పొందిన వారికి, లైసెన్సు తీసుకోవాలనుకునే వారిని, గుర్తించి ట్రాఫిక్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు.జాతీయ రహదారి పై ప్రమాదాలు జరిగిన వెంటనే 1033 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలి. జాతీయ రహదారి పై ప్రమాదం జరిగిన వెంటనే తక్షణ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 1033 కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ నెంబరును విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.108 కు ఫోన్ చేయడం, క్షత గ్రాతులకు సి.ఆర్.పి చేయడం, దగ్గరలోని ఆసుపత్రికి పంపించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు

అమ్మాయిల భద్రత కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబరును వినియోగించుకోవాలి

బాల్య వివాహాలు అరికట్టేందుకు ఈ వారం పొడవునా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలక్టర్ తెలియజేశారు.బాల్య వివాహాలు నివారించేందుకు అన్ని మండలాల్లో మండల స్థాయి కమిటీ లు, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్లు, పోలీస్ ఇన్స్పెక్టర్‌లు,పంచాయతీ సెక్రటరీలు బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతినెల 30వ తేదీ న నిర్వహించే సివిల్ రైట్ డే రోజుల బాల్య వివాహాల నియ ంత్రణ,అవగాహన కొరకు సైతం వినియోగించుకోవాలని సూచించారు.అమ్మాయిల పై జరిగే ఎలాంటి హింసల కైన 1098 కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి

రోడ్డు భద్రతా కమిటీ సమావేశం అనంతరం అక్కడే మాదక ద్రవ్యాల నివారణ పై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల తయారి, వినియోగం పై డేగ కన్ను ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.కమిటీ సభ్యులను ఎప్పటికప్పుడు ఉత్తేజపరుస్తూ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై అవగాహన కొరకు కొత్తకోట లో ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అద నపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, రోడ్లు భవనాలు కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, ఆర్డీఓ పద్మావతి,ఆర్టీఏ మానస,జాతీయ రహదారుల అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.



ప్రాజెక్టులకు భూసేకరణను వేగవంతం చేయాలి

జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ అంశాలకు సంబం ధించి రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.గణప సముద్రం రిజ ర్వాయర్ బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి 197 ఎకరాలు నవంబర్ 20 లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, 27 ప్యాకేజీ కింద భూసేకరణ, అవార్డు జారీ ప్రక్రియ నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్నారు.గణపురం బ్రాంచ్ కెనాల్‌లో కర్ని తండా పార్ట్ లో 171 ఎకరాలు సర్వే కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఇర్రిగేష ఎస్. ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ లు మధుసూదన్ రావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ మల్లయ్య, ఆర్డీవో పద్మావతి, ఏడి సర్వే బాల కృష్ణ, డి.ఈలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

'ఒకే దేశం - ఒకే ఎన్నిక ' ప్రజాస్వామ్యానికి విరుద్ధం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి



ఒకే దేశం - ఒకే ఎన్నిక అంటూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నాకు చట్టాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దళితవాడ కర్రెమ్మ గుడి సెంటర్లో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించాలని బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.కార్యక్ర మానికి సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య అధ్యక్షత వహిం చారు. ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు.పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు మున్సిపల్, గ్రామపంచాయతీ తదితర స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలు జెమిలీ ఎన్నికలు జరగాలన్న రామ్నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులను కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిందని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వ ంగా జీవిస్తున్న దేశమన్నారు. ఫెడరల్ రాజ్యాంగం లో నడుస్తున్న ప్రజాస్వామ్య దేశమని ఈ దేశంలో అనేక రాష్ట్రాలు, అనేక సాంప్రదాయాలు అనేక మతాలకు నిలయంగా ఉన్న భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రభు త్వం ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే మతం ,ఒకే పార్టీ, ఒకే పన్ను, ఒకే భాష హిందీ, ఒకే జాతి ,ఒకే భోజనం శాఖాహారం, ఒకే రేషన్ కార్డు, ఒకే రకమైన పోలీసు డ్రెస్ వంటివి కేవలం స్వదేశీ ,విదేశీ పెట్టుబడు దారులకు సరుకులు దేశవ్యాప్తంగా అమ్ముకునేందుకు ఉపయోగపడతాయని విమర్శించారు.జమిలి ఎన్నికల వల్ల చాలా డబ్బు ఆదావుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలిగించడానికి వారిస్తుందన్న పసలేని వాదనను బిజెపి ముందుకు తెస్తుందని విమర్శించారు. రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది అన్నారు. బిజెపి అధ్యక్ష పరిపాలన కోసం తహతహలాడుతున్నదని దీన్ని ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు పెద్ద ఎత్తున వ్యతిరేకించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు పరమేశ్వర ఆచారి, గంధం మదన్, నాయకులు జి. బాలస్వామి, గంధం గట్టయ్య, బిసన్న, నందిమల్ల రాములు, చిన్న గట్టు, శేషయ్య, మన్యం, డి .బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ - వనపర్తి రూరల్



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసినా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం దేశం కోసం రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణ త్యాగాలు చేశారని వారు త్యాగాలను వెలకట్ట లేమన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలని వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని ఆయన అన్నారు.పోలీసు అధికారులు రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, కొత్తకోట ఎస్సై మంజునాథరెడ్డి,, పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి ,ఆత్మకూరు ఎస్సై నరేందర్, అమరచింత ఎస్సై సురేష్ ,చిన్నంబావి ఎస్సై రమేష్ గౌడ్ ,పోలీసు అధికా రులు, సిబ్బంది, యువకులు, వివిధ సంఘాల నాయ కులు ,123 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ 123 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు అందజేయడం జరిగిందని రక్తదానం చేసినటువంటి వారికి ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి ఎస్పీ రాందాస్ తేజ వాత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,వనపర్తి సిఐ,ఎం కృష్ణ, ఆత్మకూరు సిఐ శివకుమార్ ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ సాగర్ ,వైస్ చైర్మన్ సయ్యద్ కలం పాషా, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు గోనూరు యాదగిరి, అహ్మద్ , శ్యామ్, ప్రభుత్వ ఆసుపత్రి టెక్నికల్ సిబ్బంది లక్ష్మీపతి , రమేష్, మహమూద్ ,సంతోష్, లక్ష్మి ,సిబ్బంది ,విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉన్నారు .

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి



వనపర్తి : జిల్లాలోని వికలాంగులు, మహిళలు, పేదలు, విద్యార్థులు న్యాయస్థానాల పరిధి. లో లభించే ఉచిత న్యాయ సేవలను వినియోగి ంచుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి రజిని సూచిం చారు.జిల్లా కేంద్రంలోని మండల మహిళా సమాఖ్యలో బుధవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు ,మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారం దరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవి ధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు నల్స టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేసి పొందవచ్చని తెలిపారు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం కోరవచ్చన్నారు. మహిళా చట్టాలలో ముఖ్యమైనవి గృహహింస చట్టం మానసికంగా, శారీరకంగా,ఆర్థికంగా హింసించడం అవి శృతిమించినప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపారు.అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ వయోవృద్ధుల చట్టం గురించి వివరించారు. డి. కృష్ణయ్య వైస్ ప్రెసిడెంట్ సఖి కేంద్రం లీగల్ అడ్వైజర్ మాట్లాడుతూ మహిళలకు సఖి కేంద్రం సేవల గురించి వివరి ంచారు. కార్యక్రమములో ఏ.పి.ఎం. వెంకన్న, చెన్నమ్మ మహి ళా సమాఖ్య అధ్యక్షురాలు, శారదమ్మ కార్యదర్శి, సువర్ణ కమ్యూనిటీ కోఆర్డినేటర్ లోక్‌అదాలత్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు చదువులకు దూరం: ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ వనపర్తి

ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్ విమర్శించారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ముందుగా వనపర్తి కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ. 7600 కోట్లు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్, ఏఐటీయూసీ నేతలు శ్రీరామ్, గోపాలకృష్ణ మాట్లాడారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. పాసైన విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల 1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ పద్ధతినే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుందని ఇది సరికాదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించకుంటే విద్యార్థులకు సమీకరించి ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు అరవింద్, భాను ప్రకాష్, చరణ్, గణేష్, జస్వంత్, బన్నీ, శివ యాదవ్, శివ ,భాను తదితరులు పాల్గొన్నారు.

25న సిడిఎంఏ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ వనపర్తి

అక్టోబర్ 25న చలో సి డి ఎం ఏ కార్యాలయం చలో హైదరాబాద్ కు వెళుటకు అనుమతి ఇవ్వాలని మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సుమారు 65,000 మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ,ఎన్ఎంఆర్, డైలీ వైస్, ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 25న చలో హైదరాబాద్ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం. చంద్రయ్య ,పట్టణ గౌరవాధ్యక్షులు గడ్డం కురుమయ్య, అధ్యక్షులు లాల్, ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, వెంకటమ్మ, శాంతమ్మ ,జయమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

- జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం నరేందర్

నవతెలంగాణ వనపర్తి



జిల్లా పరిధిలోని ఏ మండలం, గ్రామంలోనైనా బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అధికారులతో పాటు ఆ గ్రామానికి సంబంధించిన విద్యావంతులు, గ్రామ పెద్దలపై బాధ్యత ఉంటుందని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం నరేందర్ అన్నారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో చిన్నంబావి మండలం గడ్డబస్వపురం గ్రామంలో గ్రామ కార్యదర్శి గోపాల్ రెడ్డి అధ్యక్షతన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ బలోపేత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ఎం.నరేందర్ మాట్లాడుతూ బాల్యవివహ నిషేధ చట్టం పై మాట్లాడుతూ అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తిగా నిండిన తర్వాతనే వివాహం చెయ్యాలని వివరించారు. బాల్యవివాహాలు చెయ్యడం వలన పిల్లల చదువులు ఆగిపోవడం,చిన్నతనంలో పెళ్లిపై అవగాహన ఉండకపోవడం, చిన్న వయస్సులో గర్భం దాల్చడం, రక్తహీనత ఏర్పడటం, పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో పుట్టడం, ప్రసవం సమయంలో తల్లి బిడ్డ ఇద్దరు చనిపోయే అవకాశాలు ఉంటాయని వివరించారు. ఎవరైనా బాల్యవివాహం చేసినట్లు అయితే ఆ బాల్యవివహానికి హాజరైన వరందరిపై పోలీస్ స్టేషన్లో కేస్ నమోదు చేస్తామని తెలిపారు. అత్యవర సమయంలో బాలలకోసం ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 112, 100 అంశాలపైన అవగాహన కల్పించారు. చివరగా సమావేశానికి హాజరైన వారందరితో తమ గ్రామంలో బాల్యవివహాలు జరగకుండా చూసుకుంటాము ఒకవేళ ఎవరైనా ప్రయాత్నించిన వెంటనే పై అధికారులకు సమాచారం అందిస్తాము లేదా చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందిస్తాము అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా బేగం, స్కూల్ హెచ్ ఎం కరుణాకర్, ఏ ఎన్ ఎం రాధిక, అంగన్వాడీ టీచర్ వీణమ్మ మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవేంద్ర చారి మహోత్సవం

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని నాగుల్ కడ˘మూరు గ్రామం నందు బుధవారం విశ్వ కర్మ జగద్గురు శ్రీ దేవేంద్ర చారి 72వ దివ్య ఆరాధన మహోత్సవం గ్రామం లోని దేవేంద్ర చారి సజీవ సమాధి మందిరం నందు వేద పండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆత్మకూరు సంస్థానాదేశిలు అమ్మపురం సోంభూపాల్ దొర హాజరైనారు. మఠం నిర్వాహకులు నరసింహ చారి, నవీన్ కుమార్, నందకుమార్, శ్రీనివాసరెడ్డి ,శివుడు, వీర య్యాశెట్టి ,పాషా, వెంకటాచారి, వెంకట్రా మాచారి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ- ఆత్మకూర్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన పలువురు రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారిలో ఎస్ఐ నరేందర్, కానిస్టేబుల్ క్రాంతి భీమయ్య, పట్టణానికి చెందిన రమేష్ రాము ఈశ్వర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గిరిధర్ వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలందజేశారు.



కల్వకుర్తి, కొట్ర ప్రధాన రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్

- ఎమ్మెల్యే చొరవతో రూ.30 కోట్లు మంజూరు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కల్వకుర్తి, కుట గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోక ఎన్నో ప్రమాదాలు జరిగి అనేకమంది మృతి చెందగా ఎంతోమంది క్షతగాత్రులుగా మిగిలిపోయారు. ఈ ఏడాది ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఈ విషయాన్ని వివరించడంతో కల్వకుర్తి నుంచి కొట్ర చౌరస్తా వరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారు. దాదాపు 5 కిలోమీటర్ల రహదారిని నాలుగు లైన్ల ఆధారిగా మార్చేందుకు ప్రభుత్వం దాదాపు రూ.30 కోట్లు మంజూరు చేసింది. పనులను వెంటనే చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నో ఏళ్లుగా కల్వకుర్తి ప్రాంత ప్రజలు నాలుగు లైన్ల రహదారి కోసం ఎదురుచూస్తూ ఉడడంతో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రెసిడెంట్ నారాయణరెడ్డి ఈ ప్రాంత ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. ప్రత్యేకంగా చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో హైదరాబాద్, శ్రీశైలం రహదారి విస్తరణ పనులు జరిగిన సమయంలోనే కల్వకుర్తి రహదారి విస్తరణ పనులు జరగాల్సి ఉన్నప్పటికీ అప్పటి ప్రజా ప్రతినిధుల చేతగానితనం వల్ల ఈ పనులు జరగలేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

మాజీ సర్పంచ్‌కి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న రామచంద్రా రెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అతని కొడుకు శ్రీధర్ రెడ్డి అడిగితెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆస్పత్రి నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎస్‌విఆర్, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పీసీసీ అధ్యక్షులను కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-వంగూరు

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులను బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీఎస్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాని అందజేశారు. మండల సమస్యలపై దృష్టి పెట్టి అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

ఫసియోద్దీన్‌కు సన్మానం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్, కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడు, న్యాయవాది సయ్యద్ ఫసియోద్దీన్‌ను కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయనను పూలమాలు, శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా హబీబ్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. జిల్లాస్థాయి కమిటీలో ఫసియోద్దీన్‌కు స్థానం కల్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు హబీబ్ ఖాన్, సాదిక్ పాషా, కౌన్సిలర్ నిజాం, మహమ్మద్ గౌస్, షేఖ్ వాజిద్, ఇంతియాజ్, సలీం, ఫహీం, సుల్తాన్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కొరత

- బయటికి రాస్తున్నారని రోగుల ఆవేదన



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని వంద పడకల ఆస్పత్రిలో మందుల కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కోత రూపాయలు ఖర్చు చేస్తూ 100 పైకి ఆస్పత్రి నిర్మాణం చేశారు. రోజుకు 100 నుంచి 350మంది వరకు రోగులు వస్తుంటారు. మందుల కొరత ఉంది. వైద్యులు రోగులకు మందులు బయటికి రాస్తున్నారని కొందరి రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణయ్య అనే సీనియర్ సిటిజన్ ఆస్పత్రికి వెళ్లాడు. మూత్రనాల సమస్యతో వెళితే కొన్ని మందులు ప్రభుత్వ సప్లై లేదని బయటికి రాశారు. ప్రైవేట్ మెడికల్ షాప్‌లో రూ.1100 పెట్టి కొనుగోలు చేసినట్లు సీనియర్ సిటిజన్ కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా చాలామంది అయింట్మెంట్ అగితే కూడా సప్లై లేదని చెప్తున్నట్టు కొందరు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల మందులు పేదలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు

నవతెలంగాణ-వంగూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. కానీ మారుమూల గ్రామాలకు ఎలాంటి ఉపయోగం లేదు. సీఎం సొంత మండలంలోని పోతారెడ్డిపల్లి, జాజాల, అన్నారం గ్రామాలకు ఎలాంటి బస్సు సౌకర్యం లేదంటూ సీపీఐ(ఎం) జిల్లా మెంబర్ చిలక బాల్‌రెడ్డి ఆరోపించారు. అచ్చంపేట ఎమ్మెల్యేకు, ఆర్టీసీ డిఎం కల్వకుర్తి బస్సు వేయాలని ఒక లెటర్ ఇచ్చిన ఇంతవరకు స్పందన లేదు. సెప్టెంబర్ 5న ఆర్టీసీ డిఎంని కలిశారు. వారి నుండి ఎలాంటి స్పందన లేదు. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు డిఎంని కలిసినా ఎలాంటి స్పందన లేదు. ఎప్పుడు వెళ్ళినా రూట్ సర్వే చేస్తాను చెప్తారు. గ్రామీణ పేదలకు అవసరం వచ్చే విధంగా బస్ సౌకర్యం కల్పించాలన్నారు. కల్వకుర్తి నుండి పోతారెడ్డి పెళ్ళికి వెళ్లాలంటే 150 నుండి 200 ఆటో కిరాయి పెట్టక తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

జీవో నెం.29తో బహుజన ఉద్యోగులకు అన్యాయం

నవతెలంగాణ-కందనూలు

జీఓ నెంబర్ 29తో బహుజన ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని పలు బహుజన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జీవో 29 ప్రతులను కాల్చి వేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 29తో బీసీలకు, బహుజనులకు అన్యాయం చేసుతుంది. అటు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ పేరుతో అన్యాయం చేస్తుంది. ఈ జీవోలను రద్దు చేయాలని బుధవాం నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి నిరంజన్, ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి జానయ్య, బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు సోమశిల సురేష్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఈశ్వర్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, (బీటీఏ)జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, డీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల అంజనేయులు, తదితరులున్నారు.

మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 25 వరకు గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ ఇంట్రా డీఈఈయూ మల్లికార్జున రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ వి.శ్రీధర్‌రావు, గ్రిడ్ ఈఈ ఎంఎస్ సుధాకర్ సింగ్, ఇంట్రా ఏఈ ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ సహాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ అంజర్ భాష, నీటి సరఫరా కార్మికులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరాలపై మెరుపు దాడులు

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని బాడుగదిన్నె గ్రామ శివారులో బుధవారం కోడి పందేల స్థావరాలపై దాడి నిర్వహించినట్లు కోడేరు ఎస్సై కే.గోకారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని బాడుగ దిన్నె శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో కొల్లాపూర్ సీఐ మహేష్, కోడేరు మండల పోలీస్ సిబ్బంది అట్టి కోడి పందేల స్థావరాలపై దాడి చేసి 21 బైకులు, 12 కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న వ్యక్తులపై దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నవోదయ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బిజినేపల్లి

వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో 2025-26 విద్యాసంవత్సరం 9వ, 11వ తరగతులలో ఖాళీగా వున్న సీట్లలో ప్రవేశానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్‌లో ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ మే 1, 2010 నుండి జూలై 31, 2012 తేదీల మధ్య జన్మించి ఉండాలని, 11వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉమ్మడి జిల్లాలో చదువుతూ జూన్ 1, 2008 నుండి జూలై 31, 2010 తేదీల మధ్యలో జన్మించి ఉండాలని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఉచితంగా www.navodaya.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే వారి తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై వుండాలని, రెండు తరగతుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 8, 2025న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అర్హులైన ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలని కోరారు.

సాగునీటి ప్రాజెక్టుల..

భూ సేకరణ సర్వేను వేగవంతం చేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- వారం వారం సర్వే పనులపై సమీక్ష నిర్వహించాలి
- నిర్ణీత సమయంలో పనులు పూర్తి కాకుంటే చర్యలు తప్పవు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోత పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్యాకేజ్ 29లో గల భూ సేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన కేఎల్ఐ, పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టుల పనుల నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, సాగునీటి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్సీ సత్యనారాయణ రెడ్డి, ఈఈలు, డీఈలు, ఆర్డీవోలు తహసిల్దార్లు, ఏజెన్సీలతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కావున సంబంధిత శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేసి భూ సేకరణను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రాజెక్టు పరిధిలోని ఉన్న ప్యాకేజీలో భూ సేకరణ పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని, ఇప్పటి వరకు సేకరించిన ఇంకా మిగిలిపోయిన భూముల వివరాలను నెల లోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని నిర్మాణమవుతున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణతో పాటు మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ 29 లో 132 ఎకరాల భూమి సర్వే చేయాల్సి ఉందని, ఇరిగేషన్ అధికారులు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏజెన్సీలు కలిసి భూమి యజమానులతో మాట్లాడి త్వరగా భూ సేకరణ సర్వే చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధుల, తహసీల్దార్‌ల సహకారంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పనులపై మండలా, గ్రామాలస్థాయిలో రిపోర్టులు సిద్ధం చేయాలని, వారం వారం సమావేశాలు నిర్వహించి పురోగతిపై నివేదికలు ఇవ్వాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పలు సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు పలు రకాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు కలెక్టర్ స్పందించి, సమస్యలను అన్నిటిని పరిష్కరించేందుకు, స్వయంగా తను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

కందనూలు : ధరణి పోర్టల్‌లో పెండింగ్ భూ సమస్యలను రానున్న 15 రోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలిసి ఆర్డీవోలు తహసీల్దార్లతో ధరణి పెండింగ్ ఫిర్యాదులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మీసేవ దరఖాస్తుల పరిష్కారానికై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై మండలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన సంబంధిత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ, స్పష్టమైన వాటిని 15 రోజుల్లో పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులు అన్నింటినీ పరిష్కరించాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారంలో దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలను, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను తహసిల్దారులు పెండింగ్‌లో లేకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు చంద్రశేఖర్ యూసుఫ్ అలీ, రవికుమార్, నయుముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





నవతెలంగాణ-బిజినేపల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లేదంటే చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకంలో భోజనం సరిగా ఉండడం లేదని వివరించడంతో వంట ఏజెన్సీని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు తరగతి గదులలో కూర్చో ఎందుకు బెంచ్‌లు కుర్చీలు లేవని అదేవిధంగా పలు సమస్యలను దృష్టికి తీసుకురావడంతో వెంటనే పాఠశాల విద్యార్థులకు బెంచ్‌లను అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా, వైద్య రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో కూడా విద్యను అభివృద్ధి చేసేందుకు పేదలకు కూడా ఉన్నత విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలను ప్రారంభిస్తుందన్నారు.

జీవితంలో కంటిచూపు అత్యంత ప్రధానం..

ప్రతి మనిషి నిత్య జీవితంలో ముందుకు సాగాలంటే కంటిచూపు ఎంతో ప్రధాన పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నంది వడ్డేమాన్‌లో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, శాయిన్‌పల్లి మాజీ సర్పంచ్ అవంతి శంకర్, వట్టెం మాజీ సర్పంచ్ అమృత రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, స్థానిక ఎస్సై కే.శ్రీనివాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తి ఈశ్వర్, మైనార్టీ నాయకులు ఎండి.ముక్తార్ నజీర్, గంగనమని తిరుపతయ్య, జయకృష్ణ, వాల్య నాయక్, మేతరి సత్యం, బంగారి పర్వతాలు, దాసర్ల సైదులు, పండ్లపాష, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులున్నారు.

చెక్కుల పంపిణీ..

కందనూలు : నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో రాజకీయాల కోసం అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను త్వరితగతిన పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ, మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం తాము పని చేస్తున్నామన్నారు. ప్రజలు ఎప్పుడైనా సమస్యలను వివరించేందుకు తమ కార్యాలయం వేదికగా ఉంటుందన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



నవతెలంగాణ - బల్మూరు

అచ్చంపేట నియోజకవర్గంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల భవనాలను నూతనంగా నిర్మించడం తోపాటు కాలానుగుణంగా అభివృద్ధి పరమైన ఏర్పాట్లను కూడా సమకూర్చడం జరుగుతుందన్నారు. సకాలంలో నూతన భవనం నిర్మించేందుకు కృషి చేయాలని.. అధికారులు, నాయకులు చిత్తశుద్ధి పని చేయాలన్నారు. గ్రామంలోని మసీదులో అదనపు భవన నిర్మాణ పనులకు హామీ ఇచ్చారు. స్థానిక బీసీ బాలుర వసతి గృహం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నదని నూతన బీసీ బాలల వసతి గృహం ఏర్పాటు చేసేందుకు ఖచ్చితంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు భవన కార్మికుల వినతి..

భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని బుధవారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చింత భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గ్రామ కంఠం లోని భూమిలో పూరిగుడిసె వేసుకొని ప్రతి నెలా సమావేశాలు జరుపుకొని మా సాధక బాధకాలు చర్చించుకునే వాళ్ళమని అట్టి స్థలాన్ని స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు తొలగించడం జరిగిందని, భవనం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాకు స్థలము కేటాయించి భవన నిర్మాణం కోసం పూర్తి సహకారాలు అందించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి కచ్చితంగా స్థలం కేటాయించి భవన నిర్మాణం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శికి గ్రామ ప్రత్యేక అధికారికి కూడా వినతి పత్రం ఇచ్చామన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి మహేందర్, వెంకటయ్య, బిట్టు, విష్ణు, బాలయ్య, వెంకటేష్, మల్లేశ్, బాలస్వామి, సహదేవుడు, తిరుపతయ్య, రాములున్నారు.

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ కోట్ల రూపాయల అవినీతిపై..

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల మౌనం ఎలా..? : బీఎస్పీ

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ కోట్ల రూపాయల అవినీతిపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల మౌనం ఎలా..? బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచందర్ ప్రశ్నించారు. బీఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న మున్సిపాలిటీ అవినీతిపై విచారణ చేపట్టి, దోషులుగా తేలిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించామని తెలిపారు. దాదాపు 15 రోజులు గడుస్తున్న ఇప్పటికి కలెక్టర్ కార్యాలయం నుండి ఎలాంటి స్పందన లేదని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోనీ మున్సిపాలిటీలో అవినీతి జరిగి, ప్రాథమిక విచారణల ఫైల్స్ జిల్లా అధికారుల టేబుల్స్ మీద ఉన్న అవినీతి పరులను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అవినీతి పరులను ఎవరూ కాపాడుతున్నారని నిలదీశారు. నిరంతరం జిల్లా కేంద్రంలో ఉండే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలు ఇప్పటి వరకూ ఎందుకూ మున్సిపాలిటీ అవినీతిపై స్పందించడం లేదని విమర్శించారు. మున్సిపాలిటీ కౌన్సిల్‌లో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు అవినీతి ఎందుకు మౌనం పాటిస్తున్నారని దుయ్యబట్టారు. జిల్లాల్లో ఆడిట్ సెల్ ఎందుకు సక్రమంగా పని చేయడం లేదని అడిగారు. ఆడిట్ జరిగినప్పుడు, ఈ అవినీతి తంతు ఎందుకు బయట పడలేదని సందేహం వెలిబుచ్చారు. ఆడిట్ అధికారులను ఎవరూ మేనేజ్ చేశారో కూడా మున్సిపాలిటీ ప్రజలకు తెలుపాలని కోరారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. చివరగా వినతిపత్రాన్ని మున్సిపాలిటీ ఆఫీస్ గోడకు అంటించి నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు సి.కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్, టౌన్ అధ్యక్షులు మధు, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు బాల నాగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి : ఏఐవైఎఫ్

కందనూలు : రాష్ట్ర ప్రభుత్వం పెంగింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజురీయంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలనీ నిర్వహించిన 'ఛలో కలెక్టర్ కార్యాలయం' ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చారు. ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందారు. కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగట్టమాడుతున్న ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మొండి వైఖరిని మార్చుకోవాలన్నారు. ఈ నెల 27 లోపు నిధులు విడుదల చేయకపోతే వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఏఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు నితిన్, మురళి, శ్రీకాంత్, శివ, నాగరాజు, మంజునాథ్, వంశీ, కిషోర్, అల్తాఫ్, శివ కుమార్, బాలు పాల్గొన్నారు.

'ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడుతాం'

నవతెలంగాణ-కందనూలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని రాష్ట్ర టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా కో-ఆపరేటివ్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు టీజీవో సెంట్రల్ కమిటీ ప్రతినిధి పరమేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. నాగర్‌కర్నూల్ టీజీవో జిల్లా అధ్యకుడిగా పి.రాజశేఖర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్లుగా ఎండి.ఖాజామైనుద్దీన్, డి.నాగరాజు, వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ బి.శ్రీనివాస్, కే.నాగేశ్వరరావు, డాక్టర్ రాజేష్ కుమార్, లేడీ వింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా కే.జయమ్మ, సెక్రటరీ పి.సంజీవ, జాయింట్ సెక్రటరీలుగా ఎండి.ఖాజా వసుద్దీన్, కే.భరత్ కుమార్, కే.రవీందర్ రెడ్డి, మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ ఆర్.లలిత, ట్రెజరర్ కే.రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి.యూనుస్, వి.అమర్ సింగ్, పబ్లిసిటీ సెక్రెటరీ జి.ప్రతాప్, ఆఫీస్ సెక్రెటరీ ఎండి.జాంగిర్,కల్చరల్ సెక్రటరీ ఎం.చంద్రశేఖర్ గౌడ్, స్పోర్ట్స్ సెక్రెటరీ టి.అంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా రాజేష్ శ్యామల, డి.సందీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఏ.రోహిత్ కుమార్, జె.అశోక్ కుమార్, ఎన్నికయ్యారు.



నవతెలంగాణ స్పందన

పైప్‌లైన్ లీకేజీకి మర్మమ్మత్తులు

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని రాయిచేడు, గువ్వలోనిపల్లి గ్రామాలలో తాగునీటి సరఫరాపై పైపుల లీకేజీలను సందర్శించి 'శిక్షణ సరే పట్టింపు ఏది' అనే కథనాన్ని బుధవారం నవతెలంగాణ పత్రికలో ప్రత్యేక కథనంతో ప్రచురించగా తక్షణమే స్పందించిన మిషన్ భగీరథ అధికారి ఏఈఈ విలేకరితో చరవాణిలో మాట్లాడి పంచాయతీ కార్యదర్శులకు పైపుల లీకేజీల పట్ల చర్యలు చేపట్టాలని ఆదేశిస్తే పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి పంచాయతీ సిబ్బందితో మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించేలా కృషి చేశారు. అధికారులకు, కార్యదర్శులకు, నవతెలంగాణకు కాలనీవాసులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఆల్ హమాలి యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం ఆల్ హమాలి యూనియన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా బురాన్, వి.మల్లయ్య, బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా డి.ఈశ్వర్, సహాయ కార్యదర్శిగా టి.ఆంజనేయులు, పి.వెంకటస్వామి, కే.సత్తయ్య మొత్తం 17మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్మికుల హక్కులను కాలరాస్తూ, సంపన్న వర్గాలకు దేశ సంపదను కారు చౌకగా దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. జిల్లాలో ఆల్ అమాలీల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

విద్యుత్ లైన్‌మెన్‌ను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో విద్యుత్ సిబ్బంది కొరతతో విద్యుత్తు సరఫరా అంతరా యం కలిగి అన్నదాతలకు సరైన సమయంలో విద్యుత్తు లేక చెప్పుకోవటానికి పై అధికారులు అయినా ఏఈ, ఏడి, ఎస్ఈ లాంటి అధికారులు లేక ఉన్న తాత్కాలిక ఏఈ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఓకే జేఎల్ఎం ఉంటే వారిని కూడా రాజాపూర్ సబ్ స్టేషన్‌కు పంపటం జరిగింది. రాజాపూర్ లైన్‌మెన్ శివాజీ 50శాతం బదిలీలల్లో లేకపోయినా ప్రత్యేక చొరవతో ట్రాన్స్‌ఫర్‌పై వెళ్లారు. అక్కడ ప్రస్తుతం ఇద్దరు జేఎల్ఎంలు ఉన్నప్పటికీ కోడేరు మండల కేంద్రంలో పనిచేస్తున్న జేఎల్ఎంను రాజాపూర్ మార్చడం ద్వారా గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవటానికి సిబ్బంది కొరతతో రైతన్నలు పొలా లకు వెళ్లి పిచికారి మందులు చేయటానికి కరెంటు లేక కరెంటు ఉన్నప్పుడు వర్షాలు ఉండి పిచికారి చేయక ఆర్థికంగా నష్టపోతున్నారు. కాబట్టి తక్షణమే కోడేరు జేఎల్ఎంను తిరిగి కోడేరుకు వచ్చే విధంగా తాత్కాలిక ఏఈ చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి కోరారు. లేనియెడల అన్నదాతల ఆగ్రహానికి సంబంధిత అధికారులు బాధ్యులు కావాల్సివస్తుందని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్థిక సహాయం

బిజినేపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ వాడ కర్రెమ్మ కాలనీలో జుట్టు బాలమ్మ(80) మరణించింది. వారి కుటుంబాన్ని మాజీ మండల్ రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. ఆయన వెంబడి మంగి కుప్పయ్య, మంగి మురళి, గుంపాల రాములు, ముల్గర పరశురాములు, సాయి, మహమ్మద్ రిజ్వాన్, కావలి అంజి, శ్రీశైలం, నరసింహ తదతరులు ఉన్నారు.

దోష గొంతులో ఇరుక్కుని వ్యక్తి మృతి

కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో బుధవారం విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. కాలనీకి చెందిన ఉప్పరి వెంకటయ్య(43) అనే వ్యక్తి టిఫిన్ సెంటర్ నుంచి దోష కొనుగోలు చేసి ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఇంట్లో కూర్చుని దోష తింటుండగా దోష గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో అతను కింద పడిపోయి శ్వాస నిలిపివేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతనిని ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే అప్పటికే మృతి చెందాడు. దీంతో కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొంది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby inform that my client Mohd. Mushtaq Shariff S/o Mohd.Mukhtar Shariff R/o H.No.19-4-8/30, Hashmabad, Chandrangutta, Hyderabad, had entered into agreement of sale dated 21-10-2024, intend to purchase of land under survey No.333/ఉ-అ, an extent of admeasuring Ac.0-15 gts situated at Kalvakurthi Mandal & Village, Nagarakurnool-District vide pass book No.T03060010869 & Katha No.1617. From Banavath Sevya S/o Hanma, R/o H.No.25-50, Bagathsingh Thanda, Kalva kurthi Mandal & Municipality and my client had paid the substantial sale consideration. Anybody or organization has any claim, right, title or objection contact us with under signed documents and proof within 7 days from the date of publication failing which my client will be proceed with the further sale transaction/Registration.

MOHAMMED ZAKIR HUSSAIN
Advocate
#Flat No.301,3rd Floor, Obaid Residency, Jana Chaitanya, Phase-II, Rajendra Nagar, RR.Dist. Cell No.9391124928

సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఫ్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ చింతారవికి అందజేశారు . ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వర్షాకాలంలో అధిక వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందని పేర్కొన్నారు. వేసిన పత్తి పంటలకు సాగు తీసిన రైతులకు పెట్టుబడులు కూడా రాని దుస్థితి నెలకొందన్నారు. దీనికి తోడు పండిన పంటను ప్రైవేటు వారికి పత్తి అమ్మడంతో ఒక క్వింటాల్ వెంబడి రూ. 2000 నుంచి రూ. 3000 వరకు రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పిన ఇప్పటివరకు రైట్ సైడ్ పత్తి చేతకు కొచ్చి రైతాంగం అమ్మ కానికి సిద్ధంగా ఉన్న కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులను ఎదుర్కొ ంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్ , సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, రైతు సంఘం నాయకులు వెంకటేష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని బండ గొండ గ్రామానికి చెందిన అషణుల శ్రీకాంత్ రెడ్డి కుటుంబ కలహాలతో తన తండ్రి మందలించారని జీవితంపై విరక్తి చెంది నేను చనిపోతున్నా మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. ఎంతసేపటికి కొడుకు రాకపోయేసరికి ఊర్లో అంత వెతికి చివరికి రాత్రి 10 :30 గంటల సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి రూరల్ ఎస్సై రాముడు ఆదేశాల మేరకు.. కానిస్టేబుల్స్ ఆనందం, ప్రదీప్ కుమార్‌లు వెంటనే బండగొండ గ్రామానికి చేరుకుని అతని సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా స్మశాన వాటికలో గుర్తించి పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలపరిధిలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మండల విద్యాధికారి బాలాజీ బుధవారం సందర్శించారు. విద్యార్థులు సమ్మేటివ్ అసెస్మెంట్ -01 పరీక్షల విద్యార్థుల జవాబు పత్రాలను పరిశీలించారు. పాఠశాలలో ప్రతిరోజు తరగతిలో ఎఫ్ఆర్ఎస్ ఖచ్చితంగా పాటించాలని లైబ్రరీ ఎఫ్ఏ -1, ఎఫ్ఏ -2 మార్కులను ఆన్‌లైన్లో నమోదు చేయాలని, ఉపాధ్యాయుల హాజరు మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులకు మంచి భోజనం అందించాలని మండల విద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్ పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు భారతి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు.. భావితరాలకు స్ఫూర్తి : ఏఎస్ఐ మసూద్



నవతెలంగాణ - మరికల్

పోలీసు అమరవీరుల త్యాగాలు.. భావితరాలకు స్ఫూర్తి అని ఏఎస్ఐ మసూద్ అన్నారు. నారాయణపేట జిల్లా లిఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారావోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మరికల్ గ్రంథాలయ ఆవరణలో ప్రజలకు, అమరులైన పోలీసుల పై పాటల ద్వారా, మాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఎండీ మసూద్ మాట్లాడుతూ పోలీసులు నిరంతరం సమాజం కోసం, దేశం కోసం రేపటి తరాలవారికి మంచి భవిష్యత్తు కోసం నిరంతరం విధులు నిర్వర్తిస్తూ ఉగ్రవాదులు, నక్సల్స్ చేతిలో వీర మరణం పొందిన పోలీసులను మనమంతా గుర్తు చేసుకోవాలని వారికి వారంరోజులు ఘనంగా నివాళులర్పించాలని సూచించారు. రాబోయే తరానికి అమరులైన పోలీసుల త్యాగం స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళ బృందం సభ్యులు సురేందర్ గౌడ్,శేఖర్,లింగన్న,రూక్యనాయక్, పోలీసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పార్థివదేహానికి నివాళి



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని చాగదోన గ్రామానికి చెందిన మఠం సిద్ధరామయ్య స్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, ముని మౌర్య, ఎస్.రాము, రాజు నాయుడు, వాల్మీకి నాగరాజు, అంజి, రాముడు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

మక్తల్ నియోజవర్గ నేత మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేసిన విశేష సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆఫ్ పాండిచ్చేరి వారిచే గౌరవ డాక్టరేట్ రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యేను శాలవాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతూ ప్రమాదాల్లో గాయపడిన వారిని ఎందరినో తన సొంత ఖర్చులతో వైద్యం చేయించడం తో పాటు మరెన్నో సేవ కార్యక్రమలు చేస్తున్నారన్నారు. మక్తల్ నియోజవర్గ నేత మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేసిన విశేష సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆఫ్ పాండిచ్చేరి వారిచే గౌరవ డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓబులాపూర్ వెంకటేష్ గౌడ్ , మోహన్ రెడ్డి , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్





నవతెలంగాణ - నారాయణపేట

భూసేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. రాజీవ్‌ఎత్తిపోతల పథకం 1 కింద 82.35 ఎకరాల భూ సేకరణకు సంబంధించిన కోర్టులో డిపాజిట్ చేసిన నష్టపరిహారం డబ్బులు రైతులకు అందాయా ? లేదా ? అని అడిగి తెలుసుకున్నారు. 57.44 ఎకరాల పెండింగ్ లో ఉన్న భూసేకరణను వేగిరం చేయాలన్నారు. నష్ట పరిహారం చెల్లించిన భూమిని వెంటనే స్వాధీనం చేసు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు పరిధిలోని 83.84 ఎకరాల భూసేకరణ గాను 49.80 ఎకరాల భూసేకరణ ఎంతవరకు వచ్చిందని కలెక్టర్ ప్రశ్నించారు. అవార్డు పూర్తయిందని, డబ్బు కోర్టులో డిపా జిట్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 31 న మళ్లీ భూ సేకరణ అంశంపై సమావేశం నిర్వహించాలని, ఆ సమావేశానికి భూ సేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు భూ సేకరణకు సంబంధించిన సమగ్ర వివరాలు, పూర్తిస్థాయిఫైల్స్‌తో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, మహబూబ్ నగర్ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ బీవీ రమణారెడ్డి, ఎస్.ఈ.లు చక్రధరం,సత్య శీలా రెడ్డి, నారాయణపేట, మక్తల్‌ఈ.ఈ. సంజీవ ప్రసాద్, ప్రతాప్‌సింగ్, ఎస్.డీ.సీ.కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

అన్ని సౌకర్యాలతో.. వసతి గృహాన్ని సిద్ధం చేయాలి : కలెక్టర్

జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించి విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలతో వసతి గృహాన్ని సిద్ధం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం నారాయణపేట పట్టణంలోని బృందావన్ కాలనీలో గొల్ల బాలప్పకు చెందిన బహుళ అంతస్తులో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. విశాలమైన ఒక్కో గదిలో ముగ్గురు విద్యార్థులు ఉండేలా కల్పించిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. మూడు అంతస్తుల వసతి గృహ భవనాన్ని వసతులను చూసిన కలెక్టర్ లిఫ్టు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వసతి గృహంలోని గదులలో సెల్ చార్జింగ్ సాకెట్లు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. స్వచ్ఛ మైన తాగునీరు ఉండాలని, వసతి గృహం చుట్టూ కట్టుది ట్టమైన ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయిం చాలన్నారు.

వసతి గృహం ఆవరణలో యోగా, జిమ్ ఏర్పాటు కోసం సీసీ స్లాబ్ వేయించాలని ఆదేశించారు. వసతి గృహంలో జరుగు తున్న లిఫ్ట్ నిర్మా ణం, ప్లంబింగ్, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సేఫ్టీ తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరి మా నరుల, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిష న్, అపార్ట్ మెంట్ యజమాని, కాంట్రాక్టర్ గొల్లరవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లో కొనసాగుతున్న మోడల్ (ప్రీ స్కూల్) అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని నర్సరీ, ఎల్ కేజీ లలో అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు ఆటల ద్వారా చెబుతున్న పాఠాలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో ఎంతమంది చిన్నారులు ఉన్నారని, అంగన్వాడి కేంద్రాన్ని ప్రీ స్కూల్ గా మార్చిన తర్వాత ఎలాంటి మార్పు వచ్చిందని డి డబ్ల్యు ఓ జయను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ ఏర్పాటు చేయడంతో పిల్లల సంఖ్య చాలా పెరిగిందని, తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లకు బదులుగా ప్రీ స్కూల్ కు తమ పిల్లలను పంపిస్తు న్నారని డీడబ్ల్యు ఓ జయ తెలిపారు. చిన్నారులను నర్సరీ, ఎల్ కే జీ లలో ఎలా కూర్చోబెడుతున్నారని కలెక్టర్ అడగగా, చిన్నారుల వయసును బట్టి ఆయా తరగతులకు ఎంపిక చేసుకుంటున్నామని అంగన్వాడీ టీచర్లు తెలిపారు. తర్వాత కలెక్టర్ ప్రీ స్కూల్ లోని వంటగదిని, నిత్యవసర సరుకులు, గు డ్లను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన పౌష్టికా హారాన్ని అందించాలని సిబ్బందికి సూచిం చారు. అయితే రూ. 5 లక్షలతో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఓ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిడబ్ల్యుఓ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మండలంలోని జాజాపూర్ ఎస్సీ వాడలో గల మరో అంగన్వాడి ప్రీ స్కూల్ కు వెళ్లి అక్కడి చిన్నారుల బోధన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆ కేంద్రంలో గోడలపై రాసిన తెలుగు, గణితం, ఇంగ్లీష్ భాషల అక్షర మాలను చూసి, పెద్ద పెద్ద అక్షరాలతో అక్షరమాలలు ఉండాలని కలెక్టర్ సూచించారు. ఓ చిన్నారి చెప్పిన కోడి పిల్ల కథను విని ఆ చిన్నారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కేంద్రంలో రాసిన పక్షుల పేర్లు తప్పుగా ఉండటాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. కాగా కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రంలో శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారని అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం వెలుపల కూడా చిన్నారులను ఆకర్షించే విధంగా బొమ్మలు వేయించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డీ డబ్ల్యు ఓ జయ, సీడీపీఓ వెంకటమ్మ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



ఊట్కూర్‌లో..



నర్వలో..

నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఈ నెల 27న జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి అన్నారు. ఊట్కూర్ మండలకేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు వై. విఠోబ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రథమ మహాసభలకు ముఖ్య అతి థులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీ.కె అరుణమ్మ, నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు డాక్టర్ పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి, టియుడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, కార్యదర్శి మధు గౌడ్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు , వారి సంక్షేమం గురించి మాట్లాడడం జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రఘు గణప, నాయకులు శ్రీనివాస్, మధు,ప్రతాప్‌రెడ్డి, అశోక్, వెంకట్ రాములు, చంద్ర ప్రకాష్, అశ్వక్, మంజూర్ అహ్మద్, శంకర్ రెడ్డి, భగవంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నర్వ

ఈ నెల 27న నారాయణ పేట జిల్లా కేంద్రంలో నిర్వహించే టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘు గణప కోరారు. బుధవారం నర్వ మండల కేంద్రంలో జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడారు. జర్నలిస్టులు ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల ఆరోగ్య కార్డులు, జర్నలిస్టు పిల్లలకు ప్రయివేటు, కార్పొరేట్ విద్య విషయంలో ప్రత్యేక జీవో విడుదల చేయించాలన్నదే టీయూడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యమన్నారు. ఈ సభలకు ప్రెస్ ఆకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీ.కె అరుణమ్మ, నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు డాక్టర్ పర్ణిక రెడ్డి,వాకిటి శ్రీహరి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, కార్యదర్శి మధు గౌడ్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలను జిల్లా జర్నలిస్టులు అధిక సంఖ్యల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు నక్క శ్రీనివాస్, మధుకర్, నర్వ మండల జర్నలిస్టులు సుదర్శన్ గౌడ్, ఆంజనేయులు, పాండు, మాలన్ కోటి శంకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి.. ప్రాణదాతలు కావాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సహాయంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానం రక్తదానంపై అపోహలు వద్దని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన కార్యక్రమంలో పోలీసులతో పాటు యువకులు మొత్తం 35 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారో త్సవాల్లో భాగంగా అమరులైన పోలీస్ అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబాలకు పోలీస్ శాఖ తరుపున ప్రగాఢ సంతాపన్ని ప్రకటించారు. అమర వీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘ విద్రోహ శక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమార్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతోబాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని ఎస్పీ అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులను, యువకులను విద్యార్థులను ఎస్పీ అభినందించి ఫ్రూట్స్, బ్లడ్ డోనర్ సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్, ఆర్ ఐ నరసింహ, సీఐ లు శివ శంకర్, రామ్ లాల్ ఎస్సైలు, వెంకటేశ్వర్లు, రాములు, రెడ్ క్రాస్ సొసైటీ వారు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

- నేరాల నియంత్రణపై దృష్టిపెట్టాలి
- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నర్వ

ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసులు విధులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పై వెంటనే స్పందించి ప్రతి ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం నర్వ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో సిడి ఫైల్స్,పెండింగ్ ట్రాయల్లో ఉన్న సీడీ ఫైళ్లను పరిశీలించి, కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. స్టేషన్ రికార్డ్స్ , వర్టికల్స్ అమలు తీరు, స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్,పెండింగ్లో ఉన్న గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల సీడీ ఫైల్స్‌లను పరిశీలించి స్టేషన్లో ఎక్కువగా ఏ ఏ కేసులు నమో దవుతున్నాయన్న వివరాలను ఎస్సై కురుమయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం వీపీవోల దగ్గర ఉండాలని, ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలపాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్,పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా వంటి వాటిపై , అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నర్వ ఎస్సై కుర్మయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవో 29తో బహుజనులకు అన్యాయం

- బీసీ పొలిటికల్ జేఏసీ

నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బుధవారం బీసీ కార్యాలయంలో బీసీ నాయకుల సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్‌చారి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 29 తో బీసీలకు బహుజనులకు చాలా అన్యాయం జరుగు తుందని, ఈడబ్ల్యూఎస్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని అన్నారు. జీవో 29ని రద్దు చేసి, గ్రూపు వన్ మెయిన్స్ రీ షెడ్యూల్ చేయాలని గ్రూపు వన్ అభ్యర్థులు శాంతియుతంగా నిరసన చేసిన సందర్భంగా నిరుద్యో గులపై ప్రభుత్వం లాఠీ చార్జి చేయడం విడ్డూరమన్నారు. నిరుద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి, గ్రూపు వన్ పరీక్ష నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మెరిట్ మార్కులు సాధించకుండా టీచర్ ఉద్యోగాలు కోల్పోయారని జీవో 29 అమలుతో వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ఉద్యోగ కల్పన లో మరోమారు అన్యాయం చేయడమే లక్ష్యంగా నియంత పాలన కొనసా గిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మౌలానా, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సబ్బండ తెలుగు దినపత్రిక

5

జోగులాంబ - గద్వాల

గురువారం | అక్టోబర్ 24, 2024 | www.navatelangana.com

వైద్యాధికారుల నియామకానికి..
రేపటి నుంచి ఇంటర్వ్యూలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా ఆసుపత్రి, సీ.హెచ్.సీ అలంపూర్‌లలో వైద్యాధికారుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రి జోగులాంబ గద్వాల్, సీ.హెచ్.సీ అలంపూర్‌లో సీఏఎస్(ఎస్‌పీఎల్) జనరల్ మెడిసిన్ 3, సీఏఎస్(ఎస్‌పీఎల్) జనరల్ సర్జన్ 2, సీఏఎస్(ఎస్‌పీఎల్) గైనకోలోజిస్ట్ 4, సీఏఎస్(ఎస్‌పీఎల్) అనస్థేషియా 2, అలంపూర్‌లో జీ.డీ.ఎం.ఓ 2 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25 నుంచి 26 వరకు రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ ఇంటర్వ్యూలో పాల్గొనాలని కోరారు. ఎంపిక ప్రక్రియ గద్వాల జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ఛాంబర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రైతులను పెద్ద ఎత్తున సదస్సుకు తరలించాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 26న (శనివారం) నిర్వహించే రైతు అవగాహన సదస్సుకు సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున రైతులను తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మినారాయణ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో రైతు అవగాహన సదస్సు ఏర్పాట్లపై పంచాయతీ, వ్యవసాయ, హార్టికల్చర్, డీ.ఆర్.డీ.ఏ.అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న రైతు అవగాహన సదస్సును అధికారులు సమన్వయంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గద్వాల రైతు సదస్సు శనివారం ఉదయం 9:00 నుంచి సాయంత్రం 6:00 వరకు గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (గంజి)లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులను సదస్సుకు పెద్ద ఎత్తున తరలించేందుకు జిల్లాపంచాయతీ అధికారి, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, డీ.ఆర్.డీ.ఓ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రైతులకు సంబంధించిన ప్రత్యేకమైన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయాలని, ఈ సదస్సులో ప్రధానంగా రైతులకు ఉద్యానవనంపై అవగాహన కల్పించేందుకు శాస్త్రవేత్తలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి శ్యామ్ సుందర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ లు, ఏపీఎం, డీపీఎం తదితరులు పాల్గొన్నారు

రుణమాఫీ కాని రైతుల వివరాలను..
కలెక్టర్‌కు నివేదిస్తాం

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ రూ.2లక్షల రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించి కలెక్టర్ కి అందజేయనున్నట్లు నడిగడ్డ పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని చెబుతున్నా, వాస్తవానికి గ్రామాలలో కనీసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం.. రూ.2లక్షల లోపు ఇంతవరకు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని, ఏవైతే చిన్న, చిన్న కారణాలు చెబుతున్నారో బ్యాంకర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి వాటిని పరిష్కారం చేసి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దసరా లోపు ఇస్తామన్న రైతు భరోసా ఊసే లేదని ఆరోపించారు. గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా రైతు రుణమాఫీ కాని రైతులు వారి భూమి పట్టాపాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ పత్రాలను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ వివరాలను సేకరించి కలెక్టర్‌కి సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు , పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు , మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు నాయుడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, మండల కార్యదర్శి రాము పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు..
సీజనల్ వ్యాధులపై అవగాహన



ఇటిక్యాల - నవతెలంగాణ

గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం మునుగాల గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు .. డీపీఆర్ఓ అరీఫుద్దీన్ సారథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై కళాకారుల ఆటపాట మాదకద్రవ్యాలు వాడకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు తమ పాటల ద్వారా డప్పు కొడుతూ అవగాహన కల్పించారు. బాలకార్మిక నిర్మూలన అంశం పై పరిసరాల పరిశుభ్రత పై సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఇన్‌చార్జి ఎండీ రాహుల్, కోఆర్డినేషన్ కేశవులు , భూపతి, కవిత , స్వామి , రమాదేవి, హజరత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలుడు అదృశ్యం



నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని ఇందువాసి గ్రామానికి చెందిన వీరేష్ విద్యార్థి గత శనివారం అనగా 19.10.2024 రోజు ఇంటి దగ్గర కాలేజ్ కు వెళుతున్నానని చెప్పి, తిరిగి ఇంటి రాలేదని కుటుంబ సభ్యులు గట్టు పోలీస్‌స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేసినట్లు గట్టు ఎస్సై కేటి మల్లేష్ తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిస్తే..గట్టు పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కోరారు. బాలుడి తండ్రి తిమ్మప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.బాలుడు కనిపిస్తే ఫోన్ చేయవలసిన ఎస్ఐ నెంబర్లు 8712 670294, టంగుటూరి శ్రీనివాస్ సీఐ గద్వాల్ 8712670298, బాలుడి తల్లిదండ్రుల నెంబర్‌లు 9603553135, 9391477180లకు ఫోన్ చేయాలని కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు



నవతెలంగాణ - గట్టు

ఈ నెల 25 26 తేదీ లలో గద్వాల అనంత కన్వెన్షన్ హాల్లో సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు వీవీ నరసింహ కోరారు. బుధవారం ఈ నెల 25 26 తేదీ లలో గద్వాల అనంత కన్వెన్షన్ హాల్లో సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభల కరపత్రాన్ని గట్టు మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఎప్పుడు రైతుల, కార్మికులు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్, జాన్ వెస్లీ , రాష్ట్ర నాయకులు ఎం వీ రమణ హాజరవుతున్నారని అన్నారు. ఈ మహాసభల్లో నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో స్వామి, గోవిందు , జయన్న , శాంతప్ప , రెడ్డప్ప, లక్ష్మన్న , నర్సిములు , భీమన్న తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 8న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ..
బీసీ కమిషన్ బృందం రాక : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 8న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు విచ్చేయనుందని కలెక్టర్ బీ.ఎం .సంతోష్ తెలిపారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట, వనపర్తి ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 8 న మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని సభ్యులు బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థ నలను నిర్దేశిత నమూనాలో తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని బీఆర్ ఎస్ వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాలకు విద్యను దూరం చేయడానికి కుట్ర పడటం దుర్మార్గమన్నారు. విద్య వ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం చేయడానికి జిల్లాలోని అన్ని కాలేజీల్లో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం కమిటీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేసే నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతామన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలను మూసివేసే కుట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం దుర్మార్గమన్నారు. ఇవాళ రాష్ట్రంలో ఎస్సీ , ఎస్టీ , బీసీ, మైనారిటీ బిడ్డలు ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారంటే అది కేవలం కేసీఆర్ తీసుకొచ్చిన 33 మెడికల్ కాలేజీలవల్లనే అన్నారు. ప్రైవేటు కాలేజీల యాజమాన్యాన్ని రోడ్ల మీదకు తీసుకువచ్చే దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. గురుకులాల విద్యార్థులు దసరా సెలవులను ముగించుకొని పాఠశాలలకు వెళ్తే అక్కడ అద్దెకు ఇచ్చిన యాజమాన్యాలు వారి అద్దె భవనాలకు తాళాలు వేశారని, తమకు ప్రభుత్వం బిల్లులను చెల్లిస్తేనే తాళాలను తీస్తామని విద్యార్థులతో చెప్పడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. దీంతో విద్యార్థులు చేసేదేమిలేక మళ్లీ ఊర్లకు వెళ్తున్నారన్నారు. గతంలో కేసీఆర్ పాలనలో అద్దె భవనాలకు నెల నెల టోకన్లు ఇచ్చి వారికి బిల్లులను చెల్లించేవారన్నారు. దీంతో సమీకృత గురుకులాల విద్య వ్యవస్థ సజావుగా కొనసాగిందని పేర్కొన్నారు. కేసీఆర్ తీసుకొచ్చిన 1022 గురుకులాలలో మౌలిక వసతులు కల్పించక అద్దెలు చెల్లించక వాటిని మూసేసి కుట్రలో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పేరుతో విద్యార్థులను మోసం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి ముందు సమీకృత గురుకులాల వ్యవస్థను తీసుకోస్తామని చెప్పడం హాస్యాస్పదం అని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభం నుండే సమీకృత గురుకుల వ్యవస్థను తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రయి వేట్ డిగ్రీ , పీజీ,వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో వారు కళాశాలలకు తాళాలను వేశారని, రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి ప్రయివేట్ కళాశాలల విద్యార్థులను రెచ్చగొట్టి ఓట్లు వేయించుకొని తీరా అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్లను విస్మరించి విద్యావ్యవస్థను రోడ్లపైకి తీసుకవచ్చిందనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా విద్యార్థి విభాగం నాయకులు మాజ్, వీరేష్, ముని, మత్తాలి, ఖాజావలి , గోపాల్, మాధవ్, ఫారజ్, బాసీర్, రూపేష్, సంతన్న పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా కార్యదర్శిగా ఏ. నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 21, 22, 23 తేదీలలోభద్రాద్రి కొత్తగూడెంజిల్లా, కొత్తగూడెం లో జరుగు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభ లలో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా గద్వాలజిల్లా కార్యదర్శి ఏ. నర్మద రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహాసభల్లో గద్వాల జిల్లా ఐద్వా నిర్మాణం, గద్వాల జిల్లా లో మహిళాసమస్యలపై రిపోర్ట్‌ను ప్రవేశ పెటిందని, గద్వాల జిల్లాలో మహిళా లు ఎదు ర్కొం టున్న సమస్యలను అధికారులతో పరిష్కా రించడం జరిగింద న్నారు. భవిష్యత్‌కర్తవ్యాలను రూపొ ందించుకొని మహిళా హక్కుల రక్షణకై పోరా డుతూ సంఘం బలోపేతనికి కృషి చేస్తామని అన్నారు.

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ - గట్టు

మండలం తుమ్మలచెరువు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బలిగేరా హనుమంత నాయుడు హాజరై, మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వాల్మీకి సేవ సంఘం సభ్యులు బాసు హనుమంతు నాయుడును ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని రచించి మహర్షిగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. మహనీయుడు ఆదికవి మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో నడిచి, ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రావడం తమ అదృష్టమన్నారు. అనంతరం, వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా గ్రామ వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిరాళ్ల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంగడి బస్వారాజు, గద్వాల్ తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షులు చిన్నిపాడు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఘట్టన్నా ఆంజనేయులు, ఎస్.రాము, రాజు, బాసు గోపాల్, నాగరాజు, నల్లారెడ్డి, రామకృష్ణ, నర్సింహులు, భాస్కర్, నాయుడు, రాజగోపాల్, సామెల్, రాజు, తిమ్మప్ప, రంగస్వామి, వాల్మీకి మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కర్ణాటక లింగసూగురూ మున్సిపల్ చైర్మన్‌కి ఘన సన్మానం



నవతెలంగాణ - ధరూర్

కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా లింగసూగురూ తాలూకాలో శంకరరెడ్డి కళ్యాణ మండపంలో మున్నూరు కాపు బలిజ సమాజం అధర్వంలో 22వ వార్డ్ కౌన్సిలర్ నాగరాజు బామ్మర్ది ఇటీవలే లింగసూగురూ తాలూకా నూతన మున్సిపల్ చైర్మన్‌గా మున్నూరు బాబు రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి పదవీ భాద్యతలు చేపట్టిన సందర్భంగా నిర్వహించిన సన్మానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయచూరు ఎమ్మెల్యే పాపారెడ్డి,మున్నూరు కాపు బలిజ సమాజం అధ్యక్షులు నర్సారెడ్డి,గద్వాల మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ నూతన మున్సిపల్ చైర్మన్ బాబు రెడ్డి కీ గజమాల వేసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగసూగురూ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకొనేందుకు చైర్మన్‌తో పాటు ప్రతి కౌన్సిలర్ సహకరించాలని కోరారు. అనంతరం నూతన మున్సిపల్ చైర్మన్ బాబురెడ్డి, గద్వాల మున్సిపల్ చైర్మన్‌ను, కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీమన్నారాయణ మహేష్, కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షులు ఇషాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీ. కోటేష్ రంజిత్ , జనార్దన్ రెడ్డి, రాంచందర్ , క్రాంతి, మధు , వడ్డేకృష్ణ , శివ , గోపాల్ , చిన్న స్వామి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని గోర్లఖాన్ దొడ్డి గ్రామంలో, సమగ్ర గ్రామీణ అభివృద్ధి ఐవీడీపీ కింద, ఎల్ టీ ఐ మైండ్ ట్రీ సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పశు వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో గ్రామంలోని 183 పశువులకు వైద్య పరీక్షలు చేశారు. ఎఫ్ఎండీ ఎఫ్ ఎం డీ టీకాలు, ఇంజక్షన్లు అవసరమైన మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పశు వైద్య శాఖాధికారి డాక్టర్ పి. వెంకటేశ్వర్లు, గట్టు మం డలం పశు వైద్యాధికారి డాక్టర్ కే. శంకరయ్య, డాక్టర్ పి. వరలక్ష్మి, సహాయ పశు వైద్యాధికారి పృథ్వీ, గోపాలమిత్ర ఉరుకుందు , భవిష్య భారత్ సంస్థ వినయ్ డాక్టర్ బాలరాజు రాజారాం లైవ్లీహుడ్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, ముని స్వామి కమ్యూనిటీ ఆర్గనైజర్ పరమేష్ ఆచారి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన 'ఓపెన్‌హౌస్ '



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా జిల్లా కేంద్రంలోనీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో 21 న ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ స్టాల్స్ ఎస్పీ టీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. బుధవారం స్కూల్ అలంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, విశ్వ శాంతి హై స్కూల్, సంస్కార్ స్కూల్ - గద్వాల్, సరస్వతి ఇంటర్ నేషనల్ స్కూల్ -ఎర్రవల్లి, ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల కు చెందినవిద్యార్థులు సందర్శించారు. అందులో భాగంగా విద్యార్థిని,విద్యార్థులకు పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆయుధాలు, బాంబు డిస్పోజల్ సామాగ్రి,పోలీస్ జాగిలాల ప్రదర్శనతో పాటు వాటి వినియోగం పై వివరించారు. షీ టీమ్, ట్రాఫిక్, సైబర్ క్రైమ్, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగాల పని తీరు పై అవగాహన కల్పించారు. పోలీస్ లు ప్రజలకు అందిస్తున్న సేవలు, అత్యవసర సమయాలలో విద్యార్థులు వినియోగించాల్సిన డయల్ -100, షీ టీమ్ నెంబర్ 8712670312లపై వివరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోకి విద్యార్థులను ఆహ్వా నించి వివిధ విభాగాలను విద్యార్థులకు చూపించి అక్కడ జరిగే పని తీరును వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏ.ఓ సతీశ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ చేస్తున్న ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ పనితీరు ప్రజలకు, విద్యార్థినీ,విద్యార్థులకు తెలిసే విధంగా ప్రదర్శన చూపించడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీస్ వ్యవస్థ మానిటరింగ్ ప్రధాన కార్యాలయం నుంచి జరిగే విధానాలు విద్యార్థులకు వివరించారు. ఒక్కొక్క విభాగంలో సిబ్బంది చేసే విధులు, పోలీస్ స్టేషన్ లకు అందించే కమ్యూనికేషన్ సిస్టమ్ పనితీరు, సర్వీస్ రికార్డ్స్, రివార్డ్స్ మెంటనేన్స్ చెసే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ అలంపూర్, విశ్వ శాంతి హై స్కూల్ అలంపూర్ ఎక్స్ రోడ్డు, సంస్కార్ స్కూల్ - గద్వాల్, సరస్వతి ఇంటర్ నేషనల్ స్కూల్ -ఎర్రవల్లి, జెడ్పీహెచ్ఎస్ ధర్మవరం పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు, ఆర్ ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనలో..
నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరయ్యారు. అనంతరర ఆయన్ని వాల్మీకి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రామాయణం రాసిన ఆదికవి వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించడం సంతోషకరమని అన్నారు. మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నడిచి ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి లవన్న మల్దకల్ మండల అధ్యక్షుడు బీ. విష్ణు, కే.టి. దొడ్డి మండల నాయకులు విజయ్, భీమన్ గౌడ్, దస్తగిరి, గట్టు మండల నాయకులు రఘుపతి, గ్రామ నాయకులు ఉలిగెప్ప, నర్సింహులు, గట్టు స్వామి, నర్సింహులు, పరమేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

- జిల్లా సహకార సంఘం అధికారి బీ. శ్రీనివాసులు



నవతెలంగాణ - గట్టు

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా సహకార సంఘం అధికారి బీ. శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని జిల్లా సహకార అధికారి బీ. శ్రీనివాసులు ప్రాథమిక సహకార సంఘానికి సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక సహ కార సంఘానికి వచ్చినట్లయితే రైతుకి ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు.అనం తరం పీఏసీఎస్ చైర్మన్ కామా వెంకటేష్ ఆయన్ని శాలువాతో ఘన ంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో గద్వాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గద్ద గుండు బజారి , రిజిస్టర్ మహేష్ , సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా క్రింద కనబరచిన భూమి,లేట్ తాహెరా రషీద్ W/o లేట్ Dr రషీద్ అహ్మద్ గారికి చెందినది.కాగా ఆమె కుమారులైన Dr జావీద్ రషీద్, జూనైద్ రషీద్,జావాద్ రషీద్‌లు,నా క్లయింట్ M.జనార్ధన్‌రెడ్డికి విక్రయించుటకు గాను అగ్రిమెంటు చేసుకొనడమైనది.ఎవరికైన ఆక్షేపణలు కలిగిన ఎడల అట్టివారు ఈ క్రింద కనబరచిన మొబైల్ నంబరు ద్వారా నన్ను ఈ తేదీ నుంచి నెల రోజుల లోపల సంప్రదించగలరు.

భూమి వివరము :- జోగులాంబ గద్వాల జిల్లా,ఉండవెల్లి మం॥ ఉండవెల్లి గ్రామ శివారు ఖుష్కీ సర్వేనం. 284 పైకి యం.1-00 సెంట్లు

ఇందుకు చెక్కు బందీ:- తూ॥ సర్వే నం॥ 283 ప॥ NH-44, ఉ॥ ఇదే సర్వేనం లోని గంగపోగు బాల్‌రెడ్డి భూమి, ద॥ పుల్లూరు శివారు

కొనుగోలు దారు తరపు న్యాయవాది
సింగరాజు లక్ష్మన్న
అడ్వకేట్
డోర్ నెం.64/43/B2/1
సాయిబాబ టెంపుల్ లైన్
opp:Dist court
Kurnool Town (Dist) A.P.